
# నాలుగు ఉద్యోగాలు సాధించిన అనంతారం యువకుడు






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 2 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




## పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే...

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- సన్న బియ్యం పథకం పేదవారికి వరం
- గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది
- ప్రభుత్వం 2 వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది కోట్లు ఖర్చు చేసి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తుంది రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదగిరి గుట్ట ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్

వివరాలు 6లో..



## అమ్మవారికి మొక్కి...
## ఊరిజనం తో స్టెప్పులేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):** మండలంలోని భగ్యగోపసముద్రం తండాలో మంగళవారం జరిగిన తుల్జా భవాని పండుగ సంబరాలలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సందడి చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు పండుగ సంబరాలు హాజరైన ఆయన భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంబరాలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక



## పేదల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
- పేదలపై తగ్గనున్న ఆర్థిక భారం
- హాలియా పట్టణ కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ



# ముండ్ర వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు

**పబ్లిక్ క్లబ్ అభివృద్ధిలో వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు ముండ్రా వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు అని పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబులు తెలిపారు. మంగళవారం క్లబ్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముండ్ర వెంకటేశ్వరరావు సంతాప సభను ఏర్పాటు చేసి క్లబ్ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు అని కోదాడ పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి ఆయన శక్తి వంచనా లేకుండా కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి,బొల్లు రాంబాబు, యలగందుల నరసయ్య, ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, ఆవుల రామారావు, నాగార్జున, మేకల వెంకట్రావు, తోట రంగారావు, సీతారాం రెడ్డి, శివాజీ, మాధవరావు, హరిబాబు, పుల్లయ్య, చింతలపాటి చంద్రశేఖర్, సుంకారి సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

**సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం**

**లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణంలోని 34, 35 వార్డుల్లో డీలర్ షాప్ నెంబర్ 9 డీలర్ ఎర్ర లక్ష్మి రేషన్ దుకాణంలో ప్రతిష్టాత్మక సన్న బియ్యం పథకం టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి లు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉగాది, రంజాన్ పండుగల తర్వాత సన్న బియ్యం పండుగ జరుగుతుందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం పథకం దేశంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, షేక్ బషీర్, కందుల కోటేశ్వరరావు,వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, చింత బాబు మాదిగ, గుండె పొంగు రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, ఎర్ర వంశీ, ఏర్ర నాగభూషణరావు, అంజని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని సాయిబాబా థియేటర్ వీధిలో షాప్ నెంబర్ 3 కే శ్రీనివాస్ డీలర్ రేషన్ షాపులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్ల లో ప్రతిరోజు పండగ వాతావరణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఈ పథకం ప్రారంభించారనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబడి కర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వేలాద్రి, మైస రమేష్, కందర బోయిన వీర స్వామి, డీలర్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలి

**- ఇతర రాష్ట్రాల కార్మికులతో స్థానికులకు తీవ్ర అన్యాయం**

**- కార్పెంటర్ల సంఘం అధ్యక్షులు రేవూరి సత్యనారాయణ చారి**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోదాడ కార్పెంటర్ల యూనియన్ సంఘం అధ్యక్షులు రేవూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్పెంటర్ల సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ధరలు తగ్గించి పనులు చేస్తుండడంతో స్థానికంగా ఉండే తాము తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు సంఘంలో సభ్యత్వం తీసుకొని సంఘం నిర్ణయించిన ధరలకు చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమన్నారు. అదేవిధంగా కార్మికులందరూ తప్పనిసరిగా కార్మిక శాఖలో తమ పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లేపల్లి శ్రీధర్ చారి, సమన్వయ కమిటీ చైర్మన్ అడ్లూరి అంజయ్య చారి, కార్యదర్శి నెల్లూరి భ్రమరాచారి, కోశాధికారి నాంచార్ల ఉపేంద్ర చారి, ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, జూకంటి ఉపేంద్ర చారి, సతీష్, రాము చారి, యలమంద చారి, శ్రీనివాస చారి, గంటా చారి తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ అభివృద్ధిలో ముండ్ర వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

**వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం**

**అందజేసిన లారీ అసోసియేషన్ నాయకులు**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి):** కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధిలో ముండ్రా వెంకటేశ్వరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు లారీ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు కావడంతో మంగళవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల వారి నివాసానికి లారీ అసోసియేషన్ నాయకులు వెళ్లి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కు 1985 నుంచి నేటి వరకు గత 40 సంవత్సరాలుగా లారీ యజమానులు, రవాణారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ అభివృద్ధిలో ఆయన కీలకపాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. వారి మృతి కోదాడ లారీ అసోసియేషన్ కు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూనం కృష్ణ, అసోసియేషన్ సెక్రటరీ యలమందల నరసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఆవుల రామారావు, మాజీ కార్యదర్శి విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య, ఆల్తా హుస్సేన్, పెద్ది చంద్రమౌళి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని 29, 35 వ వార్డులలో రేషన్ డీలర్లు అశోక్,యోగానందం, రామ్మూర్తి దుకాణాలలో పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సన్న బియ్యం పేదలకు అందజేస్తున్నామని అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందించే సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్, తోట శ్రీను కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ అభినందనీయం-జిల్లా మిల్లర్స్ గౌరవధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి

**డమానూరు,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):**అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. మంగళవారం మండలంలోనీ బంకాపురం గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ ,చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు మజ్జిగ ద్వారా ఉపశవ ఎనం పొందే అవకాశం ఉందని ఇది ఉపాధి హామీ కూలీలకు, ఎండలో బయట పనిచేసి వచ్చే వారికి చాలా ఉపయోగమన్నారు.గత ఏడాది 45 రోజులు నిర్వహిం చగా ఈ సంవత్సరం 60 రోజులు నిర్వహిస్తానని తెలపటం సంతోషదాయకం అన్నారు. ప్రజల నుంచి విశేషంగా ఆదరణ ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, గ్రామ పెద్దలు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, రాయపాటి పేరయ్య, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు,పాంపాటి యాదగిరి,గుండా లింగయ్య, వెంకటేశ్వరరావు, రామయ్య, సత్యనారాయణ, మల్లికార్జున్, రాంబాబు, రవి,వెంకన్న,గోపాల్ రావు, వెంకట్ రెడ్డి, చిన్న సైదయ్య, ఎర్ర అశోక్, శ్రీనివాసరావు, సత్తిబాబు, మధు, కోటి, గంగరాజు ,కామంచి ,కోటేశ్వరరావు, తదితరులు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్ స్వగృహం లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్యఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**భువనగిరి,ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రంజాన్ పండుగ సందర్భంగా,యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకులు ,ఇల్యాస్ మహమ్మద్ ఆహ్వానం మేరకు భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో,వారి స్వగృహంలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ఈద్,ముబారక్ తెలిపిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు ఎంపీ మాట్లాడుతూతెలంగాణలో గంగా జమున,తహేజీబ్ కొనసాగుతుందని కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగను అందరం కలిసికట్టుగా నిర్వహించుకుంటామని అన్నారు. అనంతరం,ఇల్యాస్ కి పండుగ స్పెషల్ శీర్ కుర్మా తినిపించి ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే వచ్చిన అతిధులకు ఇల్యాస్ భోజనం, ఏర్పాటు చేసి స్వీట్లు అందజేసి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.మా ఇంటికి వచ్చి ఆతిథ్యాన్ని స్వీకరించినం దుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో,గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మండల ప్రెసిడెంట్ ఎలిమినేటి కృష్ణ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్,మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్.మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్,మాజీ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్,మార్కెట్ కమెటి చైర్మన్ రేఖ బాబు రావు మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ.జిల్లా నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకం కాంగ్రెస్ ప్రభుత్వ సన్నబియ్యం పథకం

## పేదలకు పట్టెడన్నం తో కడుపు నింపేందుకు సన్న బియ్యం
## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు
## టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి
## కోదాడలో పండుగ వాతావరణం లో సన్న బియ్యం సంబరాలు





**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు , టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆయాజ్ నగర్ 29,35 నయనగర్ 13వ వార్డులో ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ తో కలిసి రేషన్ డీలర్లు రామ్మూర్తి, యోగానందం, అశోక్, రాజేందర్, శ్రీనివాస్ రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ప్రారంభించేందుకు హుజూర్నగర్ రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సన్న బియ్యం పథకాన్ని ఎటువంటి అవకతకులు లేకుండా లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిటి రామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, టి పి సి సి ప్రచార కమిటీ కన్వీనర్ కె ఎల్ ఎన్ ప్రసాద్, వార్డు మహిళా నాయకురాలు నాగమల్లేశ్వరి, మాజీ వార్డు సభ్యులు డాక్టర్ బ్రహ్మం, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
## - పేదలపై తగ్గనున్న ఆర్థిక భారం
## - హాలియా పట్టణ కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ





**హాలియా,ఏప్రిల్1(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని ప్రతి పేదోడి కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా పట్టణ కేంద్రంలో అంగడి బజార్ లోని చౌక ధరల దుకాణంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం ఆకలితో ఉండకుండా కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తామని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చారిత్రాత్మకమైన పనిని కేవలం ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని స్పష్టం చేశారు.గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని,ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లు ఉచిత కరెంటు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు.జరగబోయే స్థానిక సంస్థలు,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ప్రజా ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం పై విశ్వాసంతో ఉండాలని ప్రజలను ఆకాంక్షించారు.ప్రజలందరి దీవెనలతో నాగార్జునసాగర్ ను అభివృద్ధిలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, అనుముల మండల తాహసిల్దార్ రఘు,డిటి హెచ్ ఓ ముక్తార్,ఆర్ ఐ నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,పిల్లి ఆంజనేయులు, వెంపటి శ్రీనివాస్,కుందూరు రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,మజహర్ మోహినుద్దీన్,ప్రసాద్ నాయక్,గడ్డం రమణయ్య,కోట నాగిరెడ్డి,ఎడవల్లి సోమశేఖర్,ఎడవల్లి రాంబాబు, నకిరేకంటి సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానం భక్తి ధర్మనిష్ఠ ప్రజలు పాటించి జీవితాలను సార్ధకం చేసుకోవాలి

## - వేదాంత గీత ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ అభినవ శంకరానంద స్వామి




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవస్థానం సన్నిదానంలో ఆధ్యాత్మిక భక్త సమాజం ఎట్టి కుటిరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు వంటి ఆత్మజ్ఞాన సదస్సు సోమవారం రోజున ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆంద్రప్రదేశ్ నంద్యాల జిల్లా చగలమర్రి పట్టణానికి చెందిన వేదాంత గీత సారాంశం ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ అభినవ శంకరానంద స్వామి విచ్చేసి ధ్యానం గొప్పతనాన్ని వేదశాస్త్రాల సారని తత్వ జ్ఞానాన్ని బోధించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు రోజులు జ్ఞానం భక్తి ధర్మనిష్ఠ ప్రజలు తెలుసుకొని పాటించి వారి జీవితాలను సార్ధకం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ దేవస్థానం పాలకవర్గం భక్తులు పాల్గొన్నారు.

## మేరెడ్డి సురేందర్ రెడ్డి సేవలు మరువలేనివి -మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

### -మేరెడ్డి సురేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ



**నిడమనూరు,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)**:నిడమనూరు మండలం మారుపాక గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి మాజీ సిఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి ,ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ల చేతులు మీదుగా మేరెడ్డి సురేందర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ మేరెడ్డి సురేందర్ రెడ్డి సేవలు మరువలేనివి కోనియాడారు.అదేవిధంగా సురేందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీ తీరనిలోటు అన్నారు.వీరితో పాటు నల్గొండ జిల్లా మాజీ జెడ్పీటీసీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న,హాలియ మార్కెట్ వైస్ చైర్మన్ కలగాని చంద్రశేఖర్ యాదవ్,తిరుమలగిరి (సాగర్ )మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, నిడమనూరు మండల మాజీ యంపిపి అంకతి వెంకట రమణ,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మారుపాక మాజీ యంపిటిసి చంద్రశేఖర్,సింగం రామలింగయ్య కాంగ్రెస్ నాయకులు, బుసిరెడ్డి మట్టారెడ్డి,కోటేష్,అనుముల కోటేష్,గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, కోడుమూరు నారాయణ రెడ్డి, అబ్దుల్ కరీం , తదితరులు, పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూములను కాపాడాలి రాష్ట్ర అధ్యక్షులు యాదవ్



**భువనగిరి,ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**
హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటి 400ఎకరాల భూమి వేలాన్ని ఆపివేసి దానిని కాపాడాలని తెలంగాణ మూలాయం సింగ్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వాతావరణ మార్పులు మానవులు మరియు ప్రభుత్వాల తప్పిదంతోనే.మాకు పాలన అవసరమే కానీ ప్రకృతిని విధ్వంసం చేస్తు ప్రజల మనుగడకు మూలమైన అడవులను కాపాడే బాధ్యతా ప్రజలతో పాటు ప్రభుత్వా లకు కచ్చితంగా ఉంటుందని ఇప్పటికే భూగోళం వేడిక్కి మానవ సంక్షోభం, వ్యవసాయం కుదేలై ఆహారోత్పత్తి తగ్గుతున్నదిశగా పోతుంది.ఈ మధ్యనే క్లైమేట్ సెంట్రల్,వరల్డ్ వెథర్ అట్రీభ్యూషణ్ సంస్థ నివేధికలో వెల్లడించింది.కర్భన ఉద్గారాలు, మానవ తప్పిదాలను నియంత్రిం చకపోతే ఇంకా రాబోయే రోజుల్లో తీవ్ర ముప్పు పొంచి ఉందని మనకు నివేదికలు తెలియ చేస్తూనే ఉన్నాయి. అడవులు మనకు ఆక్సిజన్, నీళు ౖ,ఆహారం, ఇంధనం ఆశ్రయాన్ని,జీవనోపా ధిని,మందులను,విలువైన వనరులు ఎన్నో మన అడవుల్లో ఉంటాయని అన్నారు.అందుకనే ఎకరాల కొద్ది భూమిని కాపాడాలని తెలిపారు లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గ్రామంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు



**భువనగిరి,ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)**భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని పలు సమస్యల,పరిష్కారానికై ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి,సురుపంగ చందు రామచంద్రపురం గ్రామ ప్రజల తరఫున,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని క్యాంపు కార్యాల యంలో కలిసి వినతి పత్రం అందజే యడం జరిగింది. గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్, అసంపూర్తిగా ఉన్న బిసి కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయాలని, అవసరమున్న చోట సీసీ రోడ్లు మంజురు చేయాలని, వ్యవసాయ బావుల వద్ద 2 నూతన,100కేవీ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసే విధంగా సంబధిత అధికారులతో చర్చించాలని కోరడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉగ్గి దుర్గా ప్రసాద్, కొండోజు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**తెలంగాణ మంత్రివర్గంలో ముదిరాజులకు అవకాశం ఇవ్వాలి**

**- ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ ముదిరాజు**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి ముదిరాజులకు రాబోవు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అలాగే ముదిరాజులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ ముదిరాజు డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను అన్ని విధాలుగా ఓట్ల రూపంగా అన్ని పార్టీలు మలుచుకొని ముదిరాజులకు తీరని అన్యాయం చేస్తున్నాయి. కావున రాబోవు సమయంలో తెలంగాణలో మంత్రి పదవితో పాటు ఎమ్మెల్సీ స్థానిక సంస్థలలో అన్ని పార్టీలు ముదిరాజులకు అత్యధిక అవకాశం కలిపించి బీసీ–డీ గ్రూపు నుండి బీసీ–ఏలోకి మార్చి ముదిరాజులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. లేకుంటే ముదిరాజులు భవిష్యత్తులో అన్ని పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అలాగే ముదిరాజుల సమస్యల పైన త్వరలో జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్ నాయకత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ముదిరాజ్ సమస్యల పైన వినతి పత్రం అందజేస్తామని తెలియజేశారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి



**హాలియా, ఏప్రిల్1(ప్రజా జ్యోతి)** సెంట్రల్ యూనివర్సిటీ కంచే గచ్చిబౌలి లోని భూముల అమ్మకాన్ని తెలంగాణ ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరప తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా హాలియా సిపిఎం నాయకులను మంగళవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టిందని అట్టి భూములను యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని యూనివర్సిటీ విద్యార్థులు పోరాడుతుంటే విద్యార్థి సంఘ నాయకులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు.తక్షణమే ప్రభుత్వం భూముల అమ్మకాన్ని ఉపసంహరించుకొని అరెస్ట్ చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : చైర్ పర్సన్ తిరుపతమ్మ.

**- ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : బూత్కూరి వెంకటరెడ్డి.**
**- పండగ వావారణంలో మండల వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ.**





**నడిగూడెం ,ఏప్రిల్ 01,ప్రజా జ్యోతి:**తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నెరవేర్చిందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.మంత్రి ఉత్తమ్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి తో కలసి మండల వ్యాప్తంగా మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా బూత్కూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేణుగోపాలపురంలో సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం సన్నబియ్యం సృష్టికర్త అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, నడిగూడెం, కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,,దేవబత్తిని రమేష్,విజయవర్ధన్ రెడ్డి వల్లాపురెడ్డి సురేందర్ రెడ్డి,దున్నా శ్రీనివాస్,మొక్కా బిక్షపతి,శెట్టి సతీష్, గడ్డం మల్లేష్ యాదవ్, రేపాల పురుషోత్తం, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జా అంజి, వీరారెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, గుర్రం నీలిమా గాంధీ, పాతకోట్ల నాగేశ్వరరావు, కొల్లు నరసింహా రావు, నూకపంగు వెంకటేశ్వర్లు,దున్నా లింగయ్య, పల్లపు శ్రీను,పాతకోట్ల రాము,నాగారపు రాము, భారి వెంకన్న, ఆయా గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

**- ఉగాది ,రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ ప్రారంభమైంది**
**- సీఎం రేవంత్ రెడ్డి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ లకు నిరుపేదలు రుణపడి ఉంటారు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం: సామినేని ప్రమీల రమేష్**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**కోదాడ: పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు మంగళవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం లో షాప్ నెంబర్ 26 (డీలర్ కోదాటి శిరీష) ప్రభుత్వ పౌరసరఫరాల దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ తో కలిసి ప్రారంభించి ఆమెమాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాడ వాడలా ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొందు, షేక్ జానీ కోదాడ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నన్నేసాహెబ్, కోదాడ పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, రంగారెడ్డి, నారపరాజు రంగారావు, మందరపు అనంత రాములు, వంగూరు గోపి, ఫిరోజ్, ఆర్కే రెడ్డి, నెల్లూరి రామారావు, బొల్లు నరేష్, సుల్తాన్ రాంబాబు , మాతంగి ప్రసాద్, విడిగొండ కనకయ్య, బొల్లు కృష్ణయ్య, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి ఈనెల 14వరకు ఛాన్స్

### తెల్ల రేషన్ కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పనిలేదు

**మిర్యాలగూడ,ఏప్రిల్ 01, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణలో యువతకు ఆర్థికచేయూతనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక పథకమైన రాజీవ్ యువ వికాసం పథకం పై తీపి కబురు చెప్పింది. దరఖాస్తు గడువు ఈనెల 14 వరకు పొడిగించడం తోపాటు, తెల్లర్లు రేషన్ కార్డ్ కలిగిన వారుఆదాయ ధ్రువీకరణ పత్రం లేకుండా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పిస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళ వారం ప్రకటన జారీచేశా రని ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఇబిసి ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్సమర్పించవలసిన అవసరం లేదు రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది.దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్స రం నుండి 55 సంవత్సర ముల లోపు వయస్సు ఉండాలని, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెనని స్పష్టం చేసింది.

1. రూ. 50 వేల లోపు రుణంకు – 100 శాతం రాయితీ
2. రూ. 1 లక్ష లోపు రుణం – 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం
3. రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం – 80 శాతం రాయితీ 20శాతం బ్యాంకు రుణం4. రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం – 70 శాతం రాయితీ 30 శాతం బ్యాంకు రుణంఉంటుంది.

దరఖాస్తు లను ఓ బి ఎం ఎం (ఆన్లైన్ బెనెఫిషరీ మానేజ్మెంట్ మానిటరింగ్ సిస్టమ్) వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రము యందు సమర్పించవలెనని. కొత్తగా దరఖాస్తుచేయదల ంచుకున్న వారు కూడా ఎంపీడీవో కార్యాలయంలోనిప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపినడాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చునని ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు.దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన డాక్యుమెంట్లు:– ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, రవాణా పథకాల కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు. అవసరమవుతాయి. యువత కోసం ప్రభుత్వం చేసిన వెసులుబాటును వినియోగించుకోవాలని కోరారు.



# ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం

**- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**



**తుంగతుర్తి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):**ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదగాని రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, డీలర్ అబ్బ గాని వెంకన్న , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం.... 7 లక్షల అస్తి నష్టం

**మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదంజరిగింది. ఉదయం షాపు తెరిచేందు కు నిర్వాహకులు పోలిశెట్టి సక్కుబాయి రాగా లోపలి నుంచి పొగలు వస్తుండటం చూసి షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్ళు చల్లి మంటలను ఆర్పారు. షాపులో మగ్గం వేసేందుకు ఉంచిన చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు,వాటి తోపాటు గా షాపులో జీరాక్స్ మిషన్, లామినే షన్ మిషన్లు కాలిపోయా యి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహ కురాలు పోలిశెట్టి సక్కు బాయి తెలిపారు. అగ్నిమా పక కేంద్రానికి సమాచారం అందించారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ బండ కవిత**

**గరిడేపల్లి,ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బండ కవిత కోరారు. మండలంలోని రేషన్ షాప్ నెంబర్ 3 లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. మండల వ్యాప్తంగా 32 షాపులలో 17388 రేషన్ కార్డులు ఉండగా 47570 లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం



అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,కటకం రమేష్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, బచ్చలకూరి మట్టయ్య, ఎల్లావుల అంజయ్య,కీతా రామారావు,బండ నర్సిరెడ్డి, షేక్ చాంద్ మియా,సుందరి నాగేశ్వరరావు,గంటా సుధాకర్ రెడ్డి,జుట్టుకొండ సత్యనారాయణ,గుండు రామాంజిగౌడ్,సందీప్, పరమేష్,గుండు సైదులు, కొలిపాక నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూముల విక్రయాన్ని ఆపేంతవరకు ఎస్ ఎఫ్ ఐ పోరాడుతుంది

**- అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేదావులు ఖండాంచాలి**


**- డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో పలువురు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు, సిపిఎం నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారు జామున అరెస్టు చేశారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూమి ని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హెచ్ సి యు లో పోరాడుతున్న విద్యార్థి లోకం పై పోలీ సులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గం అన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్నా మని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థు లతో పెట్టుకున్న ప్రభుత్వా లు గద్దె దిగడం ఖాయం అని ఇది కాంగ్రెస్ప్రభుత్వం కు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపే యాలని,నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులఅక్రమఅరెస్టులను విద్యావంతులు మేధా వులు ఖండించాలన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో కూడా గతంలోగా ఈ ముందస్తుఅరెస్ట్ లేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని అన్నారు. మొన్న ఉస్మానియాయూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకునిర్వహించొద్దని సర్కిల్ విడుదల చేయడం మరియు ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని అన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయ కులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, మిర్యాలగూడ టౌన్ కార్యదర్శిన్యూమన్,తరుణ్ బిస్మిల్లా, రఘు ఆనంద్ రవి తదితరులున్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ని సద్వినియోగం చేసుకోవాలి...!


**- మాథ్స్ వినోబారెడ్డి**



**మిర్యాలగూడ,ఏప్రిల్01, ( ప్రజాజ్యోతి ):**పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను జీరో నుండి హీరోగా మార్చిన తమ ఆచార్య ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలోఇంటర్మీడియట్ మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులలోఅనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్ మరియు ఐఐటి,జే.ఈ.ఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వారన్నారు మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 9848418201 కు కాల్ చేసి మీ యొక్క విద్యార్థి ని,విద్యార్థుల పేర్లు ను నమోదు చేసుకోవాలని కోరారు.

## గ్రూప్-1 లో ప్రతిభ చాటిన యరగాని నవీన్ గౌడ్

**గ్రూప్ -1లో 210 వ ర్యాంకు**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగాని నవీన్ గౌడ్ 474 మార్కులతో 210 ర్యాంక్ సాధించి,ప్రతిభ కనబరిచాడు. చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగా ఉండే నవీన్ గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యరగాని గురవయ్య, జయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. నవీన్ ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు హుజూర్ నగర్ పట్టణంలో,8 నుంచి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో,ఇంటర్ విజయవాడలో, ఐఐటి ముంబైలో విద్యనభ్యసించాడు. గ్రూప్-1 లో ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు, పట్టణ ప్రముఖులు నవీన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యరగాని శ్రీనివాస్, జయమ్మ, సత్యనారాయణ ,ఉమా, వెంకటేశ్వర్లు, పద్మ ,యశోద, కమల, వెంకటేష్ , భరద్వాజ్ ఉష ,ఉమామహేష్, హరీష్ ,రమేష్, నాగరాణి, కుమార్ ,సోనీ, శ్రీజ, తదితరులున్నారు.

## సన్న రకం బియ్యం కోసం అధిక సంఖ్యలో జనం

**సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**ప్రతినెల సన్న రకం బియ్యం ఇయ్యాలని ప్రజల విన్నపం**



**నాంపల్లి,ఏప్రిల్, 01(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో ప్రభుత్వ చౌకధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఉదయం జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బియ్యం పంపిణీ ప్రారంభించిన తర్వాత ఇవ్వాలి అనడంతో అప్పటి వరకు బియ్యం పంపిణీ చేయకపోవడంతో మధ్యాహ్నం మూడు గంటల నుంచి రేషన్ బియ్యం ప్రారంభించగా రేషన్ కార్డు కలిగిన వినియోగదారులు భారీ సంఖ్యలో దుకాణం వద్ద సన్న బియ్యం కోసం వేచి ఉన్నారు. ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్ నెలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నరకం బియ్యం కోసం జనం బారులు తీరారు. గతంలో బంక, దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో రేషన్ షాప్ ల వద్ద పెద్దగా స్పందన కనిపించేది కాదు. రేషన్ బియ్యం మీద ఆధారపడ్డ పేదవాళ్లు చాలామంది సన్న రకం బియ్యం పంపిణీ చేయడంతో వారి ఆనందానికి అంతులేకుండా పోయింది. బియ్యం తీసుకున్న పలువురు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు ఇలాంటి సన్న రకం బియ్యం ఇయ్యాలని కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు ఏప్రిల్ 14వరకు పొడిగింపు

**- నాంపల్లి మండల అభివృద్ధి అధికారి ఆర్ వి శర్మ వెల్లడి**



**నాంపల్లి, ఏప్రిల్,01(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఇబిసి ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి రూ.1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చుననీ నాంపల్లి పంటల అభివృద్ధి అధికారి ఆర్ వి శర్మ పేర్కొన్నారు.దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెను.1.రూ. 50 వేల లోపు రుణం -100 శాతం రాయితీ,2.రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10% బ్యాంకు రుణం, 3.రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం - 80 శాతం రాయితీ 20% బ్యాంకు రుణం,4.రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం - 70 శాతం రాయితీ 30% బ్యాంకు రుణందరఖాస్తు (ఆన్లైన్లో బెన్ఫిషరీ మేనేజ్మెంట్ మరియు మానిటరింగ్ సిస్టం) వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రము యందు సమర్పించవలెను. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చును.ఆన్లైన్ యందు దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు అని వెల్లడించారు.దరఖాస్తుకు కావలసిన డాక్యుమెంట్లు:- ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు.ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.

## పేదోడి ప్రభుత్వం ఇది

**మండల వ్యాప్తంగా ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ**

**చౌక ధరల దుకాణాల వద్ద కోలాహలం**

**సంతోషం వ్యక్తం చేసిన మహిళలు**



**చింతలపాలెం ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని, పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలం లోని పలు గ్రామాల్లో చౌక ధరల దుకాణాల వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడాలనే ఉద్దేశంతో చారిత్రాత్మకమైన సన్న బియ్యం ప్రవేశపెట్టడానికి మంత్రి ఉత్తమ్ కృషి చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని, ఇంత మంచి కార్యక్రమాన్ని తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్ కు మనం ఎప్పుడూ రుణపడి ఉండాలని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవటం చాలా ఆనందకరమని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో చింతలపాలెం డీసీసీబీ డైరెక్టర్ వేముల రంగాచారి, దొండపాడు పీఏసీఎస్ చైర్మన్ కోటిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, రేషన్ డీలర్లు ఏడుకొండలు, షేక్ సాలర్, మాజీ ఎంపీపీ చోక్లా నాయక్, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకట్ రెడ్డి, గుడిసె వెంకట రెడ్డి, సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి రవి, గొనె అంకయ్య, తాళ్లూరి సత్యం, దొంగల కార్తీక్, బత్తుల సైదిరెడ్డి, తిరుపతి రావు, అంజి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సన్న బియ్యం పథకం పేదవారికి వరం**

**గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది**

**ప్రభుత్వం 2 వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది కోట్లు ఖర్చు చేసి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తుంది**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**యాదగిరి గుట్ట ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్నిదే నని అన్నారు. 210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వా పురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కూడా కట్టిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని అన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు , ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారుప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని, పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని , పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు అంటే మహిళా, మహిళ అనేది ఇంటికి ఒక బాధ్యత, ఇంట్లో ప్రతి బాధ్యతలను అన్ని మహిళలకే తెలుసు కాబట్టి గతంలో పరిస్థితి ఇప్పుడు పరిస్థిది ఆలోచించి దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజల ఇబ్బందులను గమనించి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించి పేదలు కడుపు నిండా అన్నం తినే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఎంత ఖర్చు అయినా పేద ప్రజలకు కావలసింది అన్నం, బట్టలు, ఇండ్లు కావున వారి కడుపు నింపడమే ప్రభుత్వం ఒక లక్ష్యమని , ఇండ్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయం అని అందుకోసం మన జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల 76 వేల 188 మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందించడం జరుగుతున్నది, దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, ప్రభుత్వం పేద వారి కోసం ఆలోచించి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి 500 రూపాయలు బోనస్ ఇచ్చి అనేక రైతాంగాన్ని నుంచి కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క లభిధరులకు ఈ సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేయదని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్ ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

**మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి):**పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందనీ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రేషన్ డీలర్లు ముత్తవరపు వెంకటేశ్వర్లు,నర్రా సత్యవతి, బాలెబోయిన సతీష్ రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. పేదలకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు మురళి,రవి,రామారావు, గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు ఉద్యోగాలు సాధించిన అనంతారం యువకుడు



**గుండాల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)** శ్రమ నీ ఆయుధం అయితే విజయంనిబానిసవుతుందిఅనే నానుడినీ నిజం చేశాడు, యాదాద్రి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన యువకుడు గుజ్జుం సాయి కృష్ణా రెడ్డి. ప్రస్తుత కాలంలో ఉద్యోగం సాధించడం అనేది నిరుద్యోగులకు పెద్ద సవాల్ .కానీ ఒకటి కాదు ఏకంగా 4 ఉద్యోగాలు సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు. నేపథ్యంస్వస్థలం: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఆనంతారం,తల్లిదండ్రులు : స్వరాజ్యం, మోహన్ రెడ్డి.విద్యాభ్యాసం:మోత్కూరులోని సేక్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి వరకు, ఇంటర్ నారాయణ కాలేజి హైదరాబాద్ మరియు అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. ప్రాంగణ నియామకంలో సాఫ్ట్వేర్ కంపెనీలో ఏడాదికి రూ. 4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చినా వదులుకున్నారు. వారి పెద తాతయ్య మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరిరెడ్డి నిస్వార్థ ప్రజా జీవితం స్ఫూర్తి తో ప్రజా సేవ చేయాలని అది సర్కారు కొలువు ద్వారా సాధ్యమని భావించి సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలి పోటీ పరీక్షలను సన్నద్ధమయ్యారు.హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో నాలుగేండ్లు హాస్టల్ లో ఉండి పరీక్షలకు సిద్ధ మయ్యారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా ప్రమాణ పుస్తకాలను ఆధారంగా చేసుకొని ప్రత్యేకంగా షెడ్యూల్ రూపొందించుకొని దాన్ని అనుసరిస్తూ ప్రిపేరయ్యారు. ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు దాదాపు 10 గంటలు చదివేవారు సామాజిక మాధ్యమాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, ఇంటర్నెట్ ను కరెంట్ అఫైర్స్ వంటి విషయాలను తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగించుకున్నారు. ప్రాక్టీస్ టెస్టులు ఎక్కువగా రాసేవారు. గ్రూప్ -1 రెండు సార్లు రద్దు అయినా, గ్రూప్ -2 నాలుగు సార్లు వాయిదా పడినా కుంగిపోకుండా చివరి వరకు ప్రయత్నించి ఉత్తమ ఫలితాలను సాధించినట్టు తెలిపారు. సాధించిన ర్యాంకులు:గ్రూప్ - 1లో 446/900 మార్కులు.గ్రూప్ -2 లో రాష్ట్ర 11వ ర్యాంక్గ్రూప్ -3 లో రాష్ట్ర 29వ ర్యాంక్ గ్రూప్ -4 లో రాష్ట్ర 20వ మరియు జిల్లా ప్రథమ ర్యాంక్.ప్రస్తుతం : యాదాద్రి జిల్లా కలెక్టరేటులో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. ఈయనకు గ్రామస్తులు శాలువాలతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి, తౌటిరెడ్డి దామోదర్ రెడ్డి, ఎడ్ల దిలీప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొంగు శ్రీశైలం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజరత్నం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి



**నిడమనూరు, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)**:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎర్రబెల్లి గ్రామంలోని డీలర్ వట్టి కోటి రవి రేషన్ షాపు ,కె. ప్రియాంక రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి , నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంక సత్యంలు ముఖ్య అతిథులుగా పాల్గొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి , పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట మధుసూదన్ రెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వా చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీలు మల్క శ్రీనివాస్ రెడ్డి , మన్నెం వెంకన్న యాదవ్ ,మాజీ ఉపసర్పంచి జూలకంటి అశోక్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను ,గుండెబోయిన రాజు కంచర్ల సైదులు , సిద్ధనూర్ వెంకటేశ్వర్లు ,జూలకంటి విజయకుమార్ రెడ్డి,ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల జానయ్య ,ముడి పవన్ ,కందుకూరి నవీన్ ,కందుకూరి శంకర్ ,మాతంగి బిక్షం, పుట్ట వెంకట్ రెడ్డి, జక్కల లింగయ్య , భువనగిరి అశోక్ , లకుమాల మధుబాబు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపు నింపాలని కృతనిత్యంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ

### - ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు..



**నడిగూడెం ,ఏప్రిల్ 01 ,ప్రజా జ్యోతి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపు నింపాలని కృతనిత్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంక రెడ్డి గారితో కలిసి మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు చాకిరాల గ్రామంలో ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ బడుగు బలహీన, మైనారిటీ వర్గాల పాలిటి ఓ ఆశాజ్యోతి గా ముందుకు పోతుందని ప్రజా శ్రేయ రాష్ట్ర శ్రేయస్సుగా భావించి అట్టడుగు వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా భావించి గతంలో అందించే దొడ్డు బియ్యం ఒక్క మార్గాల ద్వారా దుర్వినియోగం అవుతున్న దృశ్య సన్నబియ్యంతో వారి కడుపు నింపాలని కృతనిత్యంతో ఇటువంటి నిర్ణయం తీసుకుందని అన్నారు , కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు....

# లక్కారం లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి )** సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆర్డీవో శేఖర్ రెడ్డి తో కలిసి కుంభం శ్రీనివాస్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని రేషన్ షాప్ 40 లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ, నాయకులు పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సూర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కొండల్, గుర్రం సత్తిరెడ్డి, మాచర్ల సంతోష్ కుమార్,గట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి )** ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు .సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం మంగళవారం జరిగే ధర్నాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి సిపిఎం నాయకులను తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వైయద్దని యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామిక వాదులు మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు . అరెస్ట్ అయిన వారిలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య తూటి వెంకటేశం, గుండెబోయిన వెంకటేశం, కోట నాగరాజు, తదితరులు ఉన్నారు

# బీజెవైఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



**తుర్కపల్లి మండలం , ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి )** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిజెవైఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యాటపెంటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నియంతృత్వానికి పరాకాష్ట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లను నరికి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్యాయమని ప్రశ్నించేందుకు వెళ్లిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అరెస్టు చేయడం విడ్డూరమని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ,మాజీ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు గౌడ్, బిజెపి వై ఎమ్ జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ నాయక్ ,గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బినారము కనకయ్య, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు చాంద్ పాషా, పాముల రామచంద్రం, ఆకుల భాస్కర్, వక్డోతు రాము నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, బినారము నరసింహులు, కందుకూరి వేణు, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ గా గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం

### - ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):-** రాష్ట చరిత్రలో ఒక గిరిజనుడికి ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంఎల్ఏ కోటా లో ఎంఎల్సిగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, జంకుతండ గ్రామపంచాయతీ వాసుల ఆద్వర్యంలో పూలదండ, శాలువా, బోకెలతో ఘనంగా సన్మానించారు. సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు వుంటుందని చెప్పారు. ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ,తిరుపతి నాయక్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శంకర్ నాయక్ మరిన్ని పదవులు పొందాలని కోరారు. రాష్ట మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు గణేష్, మక్ల నాయక్, శంకర్ నాయక్, మాంగ్యనాయక్,మోతీలాల్, నెహ్రూ, పకీర, నగేష్, అఖిల్, నరేందర్, తులిసిరాం, లచ్చిరాం, నగేష్, దివాకర్, పవన్, చిన్న,మహేందర్,హుస్సేన్, పవన్, రాంబాబు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాలి

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



**చింతలపాలెం ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాలుగు వందల ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడాలని నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులపై లాఠీచార్జి కు వ్యతిరేకంగా చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి యూ భూముల అమ్మకాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందరమౌలేశ్వర రెడ్డి. సిపిఎం శాఖ కార్యదర్శులు జంగాల పుల్లయ్య, షేక్ జానిమియా, జనగా వెంకన్న., షేక్ మస్తాన్, మోహన్ రెడ్డి, ఆదయ్య, బిక్షం, నరేందర్, షేక్ సైదా, జంగల్మియా, సాయి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొక్కి... ఊరిజనం తో స్టెప్పులేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ):** మండలంలోని భగ్యగోపసముద్రం తండాలో మంగళవారం జరిగిన తుల్జా భవాని పండుగ సంబరాలలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సందడి చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు పండుగ సంబరాలు హాజరైన ఆయన భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంబరాలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి డాన్స్ చేశారు. పండగలో ప్రత్యేక ఆకర్షణగా అలరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### గోటి తలంబ్రాలను సీతారామ కల్యాణానికి సమర్పిస్తే పుణ్యఫలం మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్



**గరిడేపల్లి,ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** ఈ నెల 6 తేదీన జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని మాజీ జెడ్పిటిసి,రామాలయ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మండల కేంద్రమైన గరిడేపల్లి లో కోదండ రామాలయంలో గోటి తలంబ్రాలు వలసే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు.గత 15 రోజులుగా రామాలయాల్లో మహిళలు వరి ధాన్యాన్ని గోటితో వలసి సహజ సిద్ధంగా తలంబ్రాలను చేస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు.జగత్ కల్యాణంలో అతి పవిత్రంగా భావించి గోటి తలంబ్రాలను తమ పంట పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని గోటితో వలసి గోటి తలంబ్రాలను సీతారామ కళ్యాణానికి సిద్ధం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాగిరెడ్డి లీల,బండ మంగమ్మ, బొంత నాగమ్మ,ధనమ్మ, సాయమ్మ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



**నిడమనూరు, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం పథకంలో భాగంగా మంగళవారం నిడమానూరు మండలం నారమ్మగూడెంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకురావడం అభినందనీయమ్నారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు వందశాతం లబ్ది చేకూరనుందని పేర్కొన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం ద్వారా అవినీతి తారాస్థాయికి చేరిందని రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ లో అమ్మడం ద్వారా అవినీతి మరింత పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని అడ్డుకోవడం కోసమే లబ్దిదారులకు నేరుగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు సన్న బియ్యం పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి,నారమ్మ గూడెం మాజీ సర్పంచ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి , పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వా చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీలు మల్క శ్రీనివాస్ రెడ్డి, గడ్డం గోవిందరెడ్డి,కసిరెడ్డి మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను ,డీలర్లు జాన్ రెడ్డి,జగన్,నాగయ్య,పలువురు నాయకులు, కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# సన్న బియ్యం అందించడం చారిత్రాత్మకం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి.....**





**మోతె ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో సిరికొండ, మోతె, హుస్సేన్ బాధ, మామిళ్ళ గూడెం, గోప తండ, గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాల కు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తాసిల్దార్ మైనంపాటి గురువారెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, కొత్తూరు గణేష్, కొత్తూరు సంతోష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు...

**ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలి**

**- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డినారమ్మగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**నిడమానూరు,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలం నారమ్మ గూడెంగ్రామంలో నిడమనూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించిన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని యాసంగి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2320,బి రకం ధర 2300లు పొందాలని పేర్కొన్నారు.అనంతరం తుమ్మడం గ్రామంలో వైకుంఠ రథం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి,నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి,నారమ్మ గూడెం మాజీ సర్పంచ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి , పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య , గడ్డం గోవిందరెడ్డి,కసిరెడ్డి మోహన్ రెడ్డి,ఏపిఎం లక్ష్మీ నారాయణ,ఏఈవో, ఐకేపీ సిబ్బంది,గ్రామ సంఘ బంధం కమిటీ,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.